18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు : 12

### సేంద్రియ వ్యవసాయ ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు

# ప్రకృతి సంరక్షిస్తుంది

**ఏకలవ్య గ్రామీణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి సేంద్రియ రైతు సమ్మేళనం**



శంకరపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4) సేంద్రియ వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు ప్రకృతిని సంరక్షిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం రోజున శంకర్పల్లి బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి మరియు వికారాబాద్ జిల్లాల ప్రకృతి మరియు సేంద్రియ రైతు సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 2లో

# జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4):జిల్లాలో సన్న బియ్యం పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలను అందజేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. సన్న బియ్యం రవాణకు సంబంధించి కావలసిన అద్దె వాహనాలను సిద్ధం చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజా పాలనలో రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలని ఆయన తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా సన్నబియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావునివ్వకుండా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గోదాముల్లో బియ్యం కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిల్వలను గమనిస్తూ, చౌక ధరల దుకాణాలకు సమయానుకూలంగా సన్న బియ్యం సరఫరా అయ్యేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలో ఆర్థిక నేరగాళ్లు ఎక్కువయ్యారు

**అబద్దపు ప్రచారాలను తిప్పికొడదాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): దేశంలో ఆర్థిక నేరగాళ్ళు ఎక్కువయిపోయారని, విజయ్ మాల్యా వంటి వారు ఆర్థిక నేరాలు చేసి విదేశాల్లో శికార్లు చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విరుచుకు పడ్డారు. శుక్రవారం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఎన్‌హెచ్44 రెస్టారెంట్‌లో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. మిగతా 2లో

# భౌ... భౌ... గుండ్లపోచంపల్లి

- మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో హడలెత్తిస్తున్న కుక్కలు
- రోడ్లపై గుంపులుగా సంచారం
- రక్తం రుచిమరిగి- ప్రజలపై దాడులు
- భయాందోళనకు గురవుతున్న జనం
- కుక్కల నియంత్రణకు పురపాలక సంఘం అధికారుల చర్యలు శూన్యం
- కుక్కల దాడిలో గాయపడ్డ ఐదుగురు

3లో



# జుంటుపల్లి జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు

**20 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





యాలాల్ మేజర్ న్యూస్: (ఏప్రిల్ 4 )మండలం జుంటుపల్లి శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అనంతరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వైస్ చేర్మెన్ నర్సిరెడ్డి, డైరెక్టర్లు మొగులప్ప,రాజుమాజీ కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప,హన్మంత్ ముదిరాజ్,యువజన కాంగ్రెస్అధ్యక్షులు వీరేశం,కలాల్ చంద్రశేఖర్ గౌడ్, జుంటుపల్లి విజయ్ కుమార్, రవి గౌడ్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీరుగారుతున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్..!



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ శిలాఫలక

- ఆరు మంది సభ్యులతో ప్రారంభమైన క్యాంటీన్
- ప్రస్తుతం ఒక్కరికే పరిమితమైన క్యాంటీన్
- కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన పథకానికి తూట్లు పొడుస్తున్న అధికారులు
- కుంటి సాకులు చెబుతూ ఇతర మహిళలకు అవకాశం ఇవ్వని అధికారులు
- ఇప్పటికైనా స్పందించి ఇతర మహిళలకు అవకాశం కల్పించాలని కోరుతున్న ప్రజలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): 2లో




క్యాంటీన్ దృశ్యం

# సేంద్రియ వ్యవసాయ ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు ప్రకృతి సంరక్షిస్తుంది








**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని, మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయ ద్వారా భూమి మంచి దిగుబడులు వస్తుందని తెలిపారు. తాను మెదక్ లోని కృషి విజ్ఞాన కేంద్రానికి , ఉపరాష్ట్రపతి తో కలిసి గత సంవత్సరం వెళ్ళినప్పుడు అక్కడ తాను సేంద్రియ వ్యవసాయం గురించి ఎంతో తెలుసుకున్నానని అన్నారు. సేంద్రియ వ్యవసాయంతో పకృతి సంరక్షించబడుతుందని, ప్రకృతిని సంరక్షిస్తే ప్రజల కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భుజం భుజం కలిస్తే చేతోడు వాదోడుగా ఎలా ఉంటుందో, ప్రజలు ప్రభుత్వాలు కలుస్తే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు తెలంగాణకు రోల్ మోడల్ గా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. గ్రామీణ వ్యవసాయ యంత్రాల ఆవిష్కరణలు విస్తృతంగా జరగాలని, దీంతో రైతులు ఆ యంత్రాలు ఉపయోగించుకుంటారని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జీనుగుర్తిలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్గానిక్ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రాబోయే తరాలకు నేర్పించడం అభినందనీయమని అన్నారు. రసాయనాలు లేకుండా గ్రామీణ వికాస కేంద్రం వారు, వనమూలికలతో షాంపూ, సబ్బులు, ఫినాయిల్ లాంటివి తయారు చేస్తున్నారని ఆయన అన్నారు. గత మెదక్ జిల్లాలో సుమారు 25 మండలాల్లో 650 మంది రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్ళించడంలో ఏకలవ్య గ్రామీణ వికాస కేంద్రం సఫలీకృతమైందని అన్నారు. పోచంపల్లిలో చేనేత కార్మికుల కోసం చింతకింది మల్లేశం నూతన యంత్రాన్ని తయారుచేసి అందరికీ బాసటగా నిల్చారని తెలిపారు. ప్రభుత్వాలు కూడా సేంద్రియ వ్యవసాయంపై మరింత దృష్టి సాధించి, గ్రామాల్లోని రైతులను సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సాధించేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ తాను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చానని, సేంద్రియ వ్యవసాయం ద్వారా పంట దిగుబడితోపాటు, భూమి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సాధిస్తే, రైతులతో పాటు ప్రజల కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. గవర్నర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని, నూతన వ్యవసాయ యంత్రాలను తయారు చేసే వ్యక్తులను సంవత్సరానికి ఒకసారి అయినా సరే రాజ్ భవన్ కు పిలిచి సత్కరించాలని విశ్రాంత బ్రిగేడియర్ కోరారు. దీనికి గవర్నర్ సానుకూలంగా స్పందించారు. తాను ప్రభుత్వ అధికారులతో పాటు రైతులతో కూడా కలిసేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత కార్యకారిని సదస్యులు , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బాగయ్య, డి ఆర్ డి ఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, సేంద్రియ రైతు సుభాష్ శర్మ, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీరుగారుతున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్..!

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): పేద మహిళలకు జీవనోపాధిని కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పం దారి తప్పుతుంది. ప్రభుత్వం మహిళలు స్వయం శక్తిని సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోకపోవడంతో రోజురోజుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఉద్దేశం నీరు గారిపోతుంది. దీన్ని పర్యవేక్షించాల్సిన మెప్మా అధికారులు సైతం తమకేమి పట్టిందిలే అన్న చందంగా వ్యవహరించడం ఒక కారణమైతే ఆరు మంది మహిళలు ఉండాల్సిన ఈ క్యాంటీన్ నిర్వాహకులు కేవలం ఒకరికి మాత్రమే పరిమితం కావడం మరో కారణం. ఇదంతా అధికారులకు తెలిసినా తెలియనట్లుగా, తమకు అనుకూలమైన వారికే ఇచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు అంతర్గత సమాచారం. ఇదంతా ఎక్కడో ఓ మారుమూల గ్రామంలో జరిగిందనుకుంటే పొరపాటే. సాక్షాత్తు నగర నడిబొడ్డు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఈ తతంగం వెలుగులోకి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆరు మంది డ్వాక్రా మహిళ గ్రూపు సభ్యులకు కేటాయించి ఇటీవలే ప్రారంభించారు. అయితే ఈ క్యాంటీన్ నిర్మించుకున్న లక్ష్యాన్ని చేరకముందే ఒక్కొక్క మహిళ అందులో నుంచి తప్పుకోవడమే కాకుండా కేవలం ఒకే మహిళ ఈ క్యాంటీన్‌ను కొనసాగించడం మరో విశేషం. ఇదంతా నార్సింగి మున్సిపాలిటీలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ప్రభుత్వం సొంత ఖర్చులతో నార్సింగి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్ నిర్వాహణ దారి తప్పడంతో స్థానిక డ్వాక్రా మహిళలు క్యాంటీన్ నుంచి తప్పుకున్నారు. అయితే మిగిలిన గ్రూపు సభ్యులు క్యాంటీన్ నిర్వాహణలో చేరడానికి ఆసక్తి చూపి దరఖాస్తులు చేసుకున్నా నార్సింగి మున్సిపాలిటీ మెప్మా ఇంచార్జ్ స్వామి ఎవరికి అవకాశం కల్పించకుండా కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయంపై సూర్య పత్రిక ప్రతినిధి మెప్మా ఇంచార్జ్ స్వామిని వివరణ కోరితే క్యాంటీన్ నుంచి ఐదు మంది తప్పుకున్న విషయం వాస్తవమేనని, వారి స్థానాలను భర్తీ చేసేందుకు ఇతర ఆర్పీలకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరూ ఆసక్తి చూపడం లేదని స్వామి బదులిచ్చారు.

దరఖాస్తు చేసుకున్న వారికి ఎందుకు అవకాశం కల్పించడం లేదు..?

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలని ఏర్పాటు చేశారు. అయితే ఆరు మందితో ప్రారంభమైన ఈ క్యాంటీన్‌లో ప్రస్తుతం ఒకరు మాత్రమే మిగిలిపోయారు. ఐదు మంది సభ్యుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అయితే ఐదు మంది సభ్యుల స్థానాలకు సంబంధించి నూతనంగా దరఖాస్తులు వచ్చినా మెప్మా ఇంచార్జ్ ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ క్యాంటీన్‌లను నిర్వీర్యం చేసేందుకు నిర్వాహణ చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఒక్కరి చేతుల్లోనే ఎంతకాలం..?

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహణలో అధికారులు వైఫల్యం చెందారా లేక దురుద్దేశ్యంతోనే ఒకే మహిళను నిర్వాహణ చేసేందుకు ప్రోత్సహిస్తున్నారా అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఒక్కరే ఈ క్యాంటీన్‌ను నిర్వహించడం వల్ల పరోక్షంగా అధికారులు లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మిగతా వారు దరఖాస్తు చేస్తున్నా ఈ కారణంతోనే బుట్టదాఖలు చేస్తున్నట్లు స్థానికంగా ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మహిళల కోసం ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ల నిర్వాహణపై దృష్టి పెట్టి ఇతర స్థానాలను దరఖాస్తుల ద్వారా ఎంపిక పూర్తి చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## చెరువులు కుంటకట్టలను తొలగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : తలకొండపల్లి ఎఫ్సీఎస్ చైర్మన్ బోల్ల యాదగిరి ముదిరాజ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని చెరువులు, కుంటలు, తొలగించి ఆక్రమిం చుకునే వారిపై ప్రభుత్వం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎఫ్‌సీఎస్ చైర్మన్ బోల్ల యాదగిరి ముదిరాజ్ అన్నారు. గరువారం మండల కేంద్రంలో ఏర్పాట చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజులు, మత్స్యకారులు, చేపల పెంపకం అమ్మకాలపై జీవనం సాగిస్తున్నామని అలాంటి చెరువులో కుంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. మండలంలోని చెన్నారం గ్రామంలో గుండప్పకట్ట కుంటను గత రెండు రోజులుగా చదును చేస్తున్నారని కుంటలను కట్టలను కాపాడాలని కోరారు. తలకొండపల్లి మండలంలో ఇప్పటికే పదుల సంఖ్యలో చెరువులు కుంటలు, కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో పలు చెరువులు, కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయి. తలకొండపల్లి మండలంలో వ్యవసాయ పొలాల్లో ఉన్న ఎన్నో కుంటలు ఇప్పటికే కనుమరుగయ్యాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులు, కుంటలు, తొలగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తలకొండపల్లి మండలంలో ఉన్న చెరువులను గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలని యాదగిరి అధికారులను కోరారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి భూమి పూజ చేసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్‌ను కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని 16 వ వార్డులోని జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో విద్యార్థులకు సరైన తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతుండటంతో ట్రస్ట్ సహకారంతో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. గతంలోనూ ట్రస్ట్ సహకారంతోనే స్థానికంగా పాఠశాల అభివృద్ధికి చొరవ చూపామన్నారు. ప్రస్తుతం ట్రస్ట్ ఆధ్వర్యంలో మరో ఆరు తరగతి గదులను ప్రారంభించడంసంతోషంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు టింకురెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఆర్థిక నేరగాళ్లు ఎక్కువయ్యారు



**మొదటిపేజీ తరువాయి...** దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ జైబాపు, జైభీమ్,జై సంవిదాన్ కార్యకక్రమానికి కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిందన్నారు. జాతిపిత మహాత్మా గాంంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ , రాజ్యాంగ అవశ్యకతలను ప్రజలుక మరోసారి చాటి చెప్పడమే కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. సంవిదాన్ బచావో నినాదంతో రాష్ట్రీయ పాదయాత్రకు కాంగ్రెస పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. దేశం మొత్తంలో 28 మంది ఆర్దిక నేరగాళ్లు ఉంటే అందులో 25 మంది గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారని మండి పడ్డారు. ఆర్దిక నేరగాళ్లకు ఓ పార్టీ కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్య సాదనకు కృషిచేసిన వారి జ్ఞాపకాలను చెరపివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. దేవంలో మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆర్థిక నేరగాళ్లు తయారై రాష్ట్రాన్ని పూర్తిగా లూటీ చేశారన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఇస్తే అధికారం చేతుల్లోకి వచ్చిన తరువాత కార్పోరేట్లకు దోచి పెట్టారన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన ప్రసంగాన్ని ఊటంకిస్తూ జైబాపు, జైభీమ్, జై సంవిదాన్ కార్యక్రమ ఆవిశ్యకతను తెలియజేశారు. రాష్ట్రంలో మరో ఆరు నెలల్లో బీఆర్ఎస్ , బీజేపి చేసిన పనులన్నీ బయటకు వస్తాయని, వారి పూర్తి చిట్టా ప్రభుత్వం వద్ద నిక్షేపంగా ఉందన్నారు. అనవసంగా కంచె గచ్చిబౌలి భూములపై రాద్ధాంతం చేస్తున్నారని అవి యూనివర్సిటీకి చెందిన భూములు కావన్నారు. న్యాయపరంగా పోరాటం చేసి ప్రభుత్వం దక్కించుకున్న ప్రభుత్వ ఆస్థి అని అన్నారు. జగరబోయే అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు కొందరు అబద్దపు ప్రచారాలకు తెరలేపుతున్నారన్నారు. అలాంటి ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పతకాలపై అవగాహన కల్పించాలన్నారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు లబ్ది పొందాలన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలసి జైబాపు, జైభీమ్,జై సంవిదాన్‌కు సంబందించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే నష్ట పరిహారాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

★ బాధితులకు అన్నీ రకాల సహాయం

★ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి





తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః భూ ములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుంది అని, నష్ట పరిహారం అందుకున్న రైతులు నష్ట పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నాడు కొడంగల్ నియోజకవర్గం లోని దుద్యాల మండలం హకీమ్ పేట్, లగ చర్ల, కు సంబందించిన రైతు లకు నష్ట పరిహారం కింద చెక్ లను పంపిణీ చేశారు. ఇరవై ఐదు మంది రైతులకు ముప్పై ఒక్క ఎకరా ఎనిమిది గుంటల భూమికి గాను ఆరు కోట్ల ఇరవై లక్ష ల రూపాయల చెక్ లను ఇచ్చారు. పారిశ్రామిక పార్కులో భూములు కేటాహించిన రైతులకు ఒకే దపా లో నష్ట పరిహారం చెక్ లు ఇచ్చినట్లు ఈ సందర్బంగా కలెక్టర్ రైతులను ఉద్దేసించి మాట్లాడుతూ చెప్పారు. రైతులకు ఒక్క ఎకరాకు 150గజాల చొప్పున ఇంటి స్థలం, అర్హత మేరకు ఇంటికి ఒక్క ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎకరం లోపు ఎంత తక్కువ భూమి ఉన్న 75గజాల మేరకు ఇంటి స్థలాన్ని ఇవ్వడం జరుగుతుందిఅన్నారు. రైతులకు ప్రభుత్వం అన్నీ రకాలుగా అండగా ఉంటుంది అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహసీల్దార్ కిషన్ పాల్గొన్నారు పలువురు అధికారులతో కలిసి కలెక్టర్ చెక్ లు అందజేశారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

▶▶ పాఠశాల చైర్మెన్ పట్లోళ్ల రాములు

▶▶ లయోలా పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

▶▶ ఆట, పాటలతో అలరించిన విద్యార్థులు








ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల చైర్మన్ పట్లోళ్ల రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్లో లయోలా పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ పట్లోళ్ల రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా సరస్వతి మాతకు జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఆట,పాటలతో దేశభక్తి గేయాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పట్లోళ్ల రాములు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో ఎవరితో ఎలా నడుచుకోవాలి అనే విషయాలను నేర్చుకోవాలన్నారు. మెరుగైన సమాజం కోసం విద్యను నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని విద్యను అభ్యసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సిములు,సీఐ రఘురాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్,పాఠశాల డైరెక్టర్ రాఘవేందర్ గౌడ్,కరస్పాండెంట్ బాలయ్య,ప్రధానోపాధ్యాయుడు వడ్ల జగదీశ్వర్,వివిధ పార్టీల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలి



కొడంగల్, ఏప్రిల్ 4 (మేజర్న్యూస్): విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కొడంగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే మంచి భవిష్యత్ ఉంటుందని, రాబోయే పరీక్షల్లో విద్యార్థులు వత్తిడికి గురి కాకుండా ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. బాగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని, ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, ఎంఈవో రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దాము, మురారి, సయ్యద్ మునీర్, ఎ.శ్రీకాంత్, టి.శేఖర్, రాజేందర్, భీములు, సంతోష్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం



బొంరాస్‌పేట్, ఏప్రిల్ 4 (మేజర్న్యూస్): సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ అన్నారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలోని మహంతీపూర్ గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్, వెంకట్రాములుగౌడ్, మల్లేశ్, హన్మంతు, ఆలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయి ప్రశంస

★ ఆస్తి పన్నుల వసూళ్లలో **89.18** శాతం సాధనతో కమిషనర్ జాకిర్ అహ్మద్‌కి గౌరవపత్రం




వికారాబాద్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 04)ః 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 89.18 శాతం మైలురాయిని దాటిన వికారాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గచ్చిబౌలిలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో, కమిషనర్ - డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టికే శ్రీదేవి చేతుల మీదుగా వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకిర్ అహ్మద్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# భౌ... భౌ... గుండ్లపోచంపల్లి





మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4) :వార్డుల్లో గ్రామ సింహాలు ఊరికి కాపలా అనే రోజులు పోయాయి. ఒకప్పుడు కొత్తవారు కనిపిస్తే అరిచే గ్రామ సింహాలు నేడు స్థానికులనే హడలెత్తిస్తున్నాయి. రాత్రుల్లో దొంగలను పసిగడతాయనుకుంటే స్థానికంగా ఉండే జనాలు, చిన్నారులు, వాహనదారులతో పాటు మూగజీవాలపై దాడులు చేస్తున్నాయి. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ఏ వీధిలో చూసినా, ఏ రోడ్లపై చూసినా.. వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది. ఒకప్పుడు ఒకటి రెండు కుక్కలు కనిపిస్తే... ఇప్పుడు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. పట్టణాలు, గ్రామాల శివారు ప్రాంతాల్లో కోళ్ల వ్యర్థాలు, మటన్ వ్యర్థాలను ఆయా షాప్ నిర్వాహకులు డంప్ చేస్తున్నారు. కుక్కలు వాటిని ఆహారంగా తీసుకొని రక్తం రుచి మరుగుతున్నాయి. గుంపులుగా సంచరిస్తూ కనిపించిన వారినల్లా గాయపరుస్తున్నాయి. ఎక్కువగా పిల్లలు వాటి బారినపడుతున్నారు. కుక్కల నియంత్రణకు పురపాలక శాఖ అధికారులు చర్యలు తీసుకోక పోవడంతో బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగు తుందనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా వీధి కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతు న్నాయి. కుక్కల దాడిలో గాయపడ్డ ఐదుగురు :గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో శుక్రవారం నలుగురిపై వీధికుక్కలు దాడి చేయగా మరొకరు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పాత గ్రామపంచాయతీ వద్ద వీధి కుక్కలు దాడి చేయడంతో మొత్తం ఐదుగురు గాయాలపాలయ్యారు. ఇందులో అధికార పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు రమణారెడ్డి సైతం వీధి కుక్కల దాడిలో గాయాలపాలయ్యారు. వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుని కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.

# రాజ్యాంగం పై బీజేపీ దాడి : వినోద్ కుమార్

### పల్లే పల్లేన జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 4):దేశంలో ప్రధాని మోడీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని జై బాపు.. జై భీమ్.జై సంవిధాన్ కార్యక్రమం ఇంచార్జీ వినోద్ అన్నారు. శుక్రవారం మండం కేంద్రంలో , తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు..జై భీమ్..జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కులగణన చేసి తెలంగాణలో రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లను కల్పించి దేశానికి ఆదర్శంగా సిఎం రేవంత్‌రెడ్డియేనని కొనియాడారు. అన్ని రాజకీయ అవకాశాలు ప్రతి ఒక్కరికి దక్కేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్ళాలని సూచించారు.భారత సంవిధాన రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మహాత్మగాంధీ వారసత్వాన్ని బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి ,మాజీ బడంగ్‌పేట్ మేయరు చిగురింత పారిజాతనర్సింహ్మారెడ్డి, తీగల అనితారెడ్డి, ఎనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కృష్ణానాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మాజీ ఎంపిపి రఘుమారెడ్డి, వత్తుల రఘుపతిరెడ్డి, అల్లె కుమార్ , ఆవుల యాదయ్య, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో వచ్చే సమూల మార్పులతోనే నిజమైన హరిత విప్లవం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): వ్యవసాయంలో వచ్చే సమూల మార్పులతోనే నిజమైన హరిత విప్లవం సాధ్యమని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు. విత్తనాన్ని సంకరం చేసి వ్యవసాయాన్ని రసాయనమయం చేసిన ప్రక్రియ హరిత విప్లవం కాదని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ తొలి విత్తనాల పండుగ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్‌లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తమ్ రెడ్డి, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డిలతో పాటు కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల విత్తనాల నిపుణులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్గానిక్ సంస్థలతో 52 స్టాల్స్ తో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విత్తనాల బ్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్.అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ విత్తనాలు గ్రామ స్థాయిలో అవగాహనతో విస్తృత పర్చాలన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే సహకారం అందిస్తామని తెలిపారు. ఐఏఎస్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాంపుల్లా రెడ్డి, ఎమినెంట్ సీడ్ కన్జర్వేటర్ (పద్మశ్రీ ) రైమతి ఘురియా ఒడిశా, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ జాకబ్ నెల్లితాన్, కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు డాక్టర్ దొంతి నర్సింహ్మారెడ్డి, సొసైటి ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ అధ్యక్షులు కార్పోలు. లీలా లక్ష్మారెడ్డి, వస్థాపకులు కె.లక్ష్మారెడ్డి, రైతులు, విద్యార్థులు, ప్రొఫెసర్లు సైంటిస్టులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సొంతనిధులతో పడమటితాండ మట్టిరోడ్డుకు ఆర్టీసి విశ్రాంత ఉద్యోగి మరమ్మత్తులు

### విశ్రాంత ఉద్యోగి శర్మనాయక్‌ను అభినందించిన ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ నుండి మాడ్గుల – ఆర్కపల్లి బిటిరోడ్డుకు అనుసంధానంగా డిఎల్ఐ కాలువను అనుసరించి పెద్దమ్మ దేవాలయం నుండి 2కిలోమీటర్ల మేర ఏర్పాటుచేసిన మట్టిరోడ్డు గతకొన్నేండ్ల కాలంగా పట్టించుకునేవారు కరువై గోతులమయంగా మారడంతో తాండవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తాండవాసుల ఇబ్బందులను గుర్తించి ఇదే తాండాకు చెందిన ఆర్టీసి విశ్రాంత ఉద్యోగి జఠావత్ శర్మనాయక్ సొంత నిధులతో ఆర్కపల్లి – మాడ్గుల బిటి రోడ్డు వరకు మొర్రం మట్టితో చదునుచేయించారు. ఈ మేరకు పడమటితాండ మట్టిరోడ్డుకు సొంత నిధులు వెచ్చించి మరమ్మత్తు పనులు చేపట్టిన శర్మనాయక్‌ను శుక్రవారం మండల పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్ అభినందించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ మాడ్గుల మండలంలోని గిరిజన తాండాల రహదారులను బిటిగా మార్చేందుకు గత యేడాదిన్నర కిందట ప్రారంభించిన పనులు నేటికి పూర్తికావడం లేదని, నిర్మాణ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల తాండల ప్రజలు ముఖ్యంగా వర్షాకాలంలో త ఈవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పనులు పూర్తిచేయని కాంట్రాక్టర్లను వెంటనే బ్లాక్ లిస్టులో చేర్చి కొత్త కాంట్రాక్టర్లను పనులు అప్పగించి గిరిజన తాండాల రహదారులను పూర్తిచేయించేందుకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తాం.అధికారుల నిర్లక్ష్యం వల్లనే పడమటితాండ రహదారిని సొంత నిధులతో మరమ్మత్తులు చేపట్టుకునే పరిస్థితి నెలకొన్నట్లు బాలునాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండవాసులు, నాయకులు జఠావత్ రమేష్‌నాయక్, జఠబూశత్ పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు : ఘనటే రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04):విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని సామాజికవేత్త గణాటే రాజు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గురువారం శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచిన చిన్నారులకు స్కూల్ సిబ్బందితో కలిసి బహుమతులను అందజేశారు.



# మహిళ రైతులు మెల్కోండి..

- అండగా నిలబడుతున్న ప్రభుత్వం అవకాశాన్ని అందిపుచ్చుకోండి
- షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 04) : మహిళ రైతులు మెల్కోండి.. అండగా నిలబడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశాన్ని అందిపుచ్చుకోండి అని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కొందుర్గు లూర్దునగర్ మహిళ రైతు కె మేరికి వ్యవసాయ పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... మహిళ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. ఒక మహిళ రైతుకు మొత్తం రూ. 40,500 విలువైనా కల్టివేటర్‌లను అందజేసినట్లు తెలిపారు. రూ.22,500లు చెల్లిస్తే ప్రభుత్వం 18 వేలు సబ్సిడి ఇస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం వచ్చిందని అన్నారు. వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి రాజరత్నం, ఏఓ సురేష్‌రెడ్డి, రైతులు నాయకులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరు విద్యార్థులకు సాయం చేయాలి...



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4)ః ప్రతి ఒక్కరు పేద విద్యార్థులకు సాయం చేయాలని అజయ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని నల్లగండ్లలో సుశి మాగళ్యం ఆర్పనేజ్ హోమ్‌లో విద్యార్థులకు 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రో హెల్త్ క్లీనిక్ ఎండి. వీరమళ్ల అజయ్‌గౌడ్ అందించారు. అనంతరం పిల్లలకు మద్యాహ్న బోజనం, స్వీట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు మానవసేవే మాధవసేవాగా భావించి, నాయకులు, స్థానికులు పుట్టినరోజు మరియు తదితర వేడుకలకు ఇలాంటి పిల్లలకు సాయం చేసి విజ్ఞతను చాటుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, రయ్యు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)పార్లమెంటులో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదించడాన్నీ హర్షిస్తూ శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు ఆమోదంతో పేద ముస్లింలకు మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. గతంలో ముస్లింల లోని ఉన్నత వర్గాలకే మేలు జరిగిందని వారు తెలిపారు. నాయకులు హరిప్రసాద్, నరసింహ, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్, చెన్నకేశవులు పాషా, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సన్న బియ్యం పథకం పేదల పాలిట ఒక వరం లాంటిది
- దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో దోమ మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇవ్వడం ఒక వరం లాంటిదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదలకు ఇస్తున్న సన్నబియ్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాంత కుమార్, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రాకొండ అంతిరెడ్డి, రాములు నాయక్, రమేష్ గౌడ్, మల్లెపల్లి కాంగ్రెస్ నాయకులు చిన్న కిష్టయ్య, బోయిని సందారం చిన్ననరసింహులు, ఇ.మొగులయ్య గౌడ్, రమేష్ నాయక్, శీను, నిమ్మలి మల్లయ్య, దొడ్ల నర్సింలు, దొడ్ల రామయ్య, నిమ్మలి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అవసరాలకు తగ్గటుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఐఐఆర్ఎం దోహదం

**– ఎన్ఎంఆర్ఈసి డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్ల**





ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04) : పారిశ్రామిక అవసరాలకు తగ్గటుగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఐఐఆర్ఎం మీట్ ఎంతో ఉపయోగ పడుతుందని నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల అన్నారు. పోచారం మున్సిపాలిటీ కాచవాని సింగారం పరిధిలోని దివ్యనగర్ నల్ల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ రీసెర్చ్ మీట్-25 ముగింపు సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ పరిశ్రమలకు కళాశాలలకు మధ్య వారధిగా పనిచేయడానికి ఐఐఆర్ఎం ఏర్పాటు అయిందని తెలిపారు. సాంకేతిక అభివృద్ధిని అందిపుచ్చుకోని నైపుణ్యత కలిగిన విద్యార్థులకు పరిశ్రమలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. నేడు ఇలాంటి వారి అవసరం పరిశ్రమలకు ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల సదస్సులో అంతర్జాతీయ, జాతీయ పరిశ్రమలలో ఉన్నత స్థాయిలో అపారమైన అనుభవం కలిగిన వారు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులు సృజనాత్మకతతో ఆవిష్కరించిన ప్రాజెక్ట్‌ల ప్రదర్శనను అతిథులు సందర్శించి సలహాలు సూచలను అందించారు. ఈ కార్యక్రమంలో అతిథులు, వివిధ విభాగాధిపతులు, ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు

**ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**



పూడుర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): విద్యార్థులు కష్టపడి చదివితేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కంకల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు విద్యార్థులు,డీఈవోగా అభిరామ్,ఎంఈఓగా యశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా హర్షవర్ధన్ లు ఒకరోజు ఉపాధ్యాయులుగా చక్కటి అభినయాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠశాల నుండి క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని సూచించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించడంతో వారి జీవితాలలో గొప్ప ఆశయాలు పుట్టుకొస్తాయని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు శ్రీను సతీష్ నాయుడు ఏఏపిసి కమిటీ చైర్మన్ ప్రమీల రాజన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం వరం లాంటిది

**మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్**



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని చిట్టెంపల్లి గ్రామంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ సార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రామ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్ సర్దార్ రాజేందర్ పాండు శ్రీను కార్తీక్ రవి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీఓ జర్నప్ప పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): పెద్దేముల్ ఎంపీడీవో (ఎఫ్ఎసి) జర్నప్ప, సంధ్యరాణి (ఉపాధ్యాయురాలు) ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**★ కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి**



పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): రాష్ట్రంలోని పేదల ఆకలిని గుర్తించి, వారి కడుపు నింపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటి సారిగా చేపట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయమని కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మైపూజ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘ డైరెక్టర్ నర్సింలు, ఎండి వహిద్,మోజోద్దీన్, మంగలి పాండు, ఎల్లప్ప, గౌస్ , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**★ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కుంకుచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, స్థానిక నాయకులు సోమలింగం, బాలకృష్ణ, ఆర్. వెంకట్ భీమ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాంబండ ఆలయ హుండీ లెక్కింపు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో కొలువై ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర దేవస్థానం పెద్ద జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు శుక్రవారం జరపగా 3,36,895 రూపాయలు రావడం జరిగిందని ఈవో బాల నర్సయ్య ఆలయ కమిటీ చైర్మన్ కోట్లా మహిపాల్ రెడ్డి తెలిపారు.అదే విధంగా స్వామి వారికీ భక్తులు మొక్కుబడుల రూపంలో ఇచ్చిన 8 కోడెలుచిన్నవి వేలంపాట వేయగా 64వేల 5 వందలకు గ్రామానికి చెందిన రైతులు దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కార్యనిర్వహణాధికారి మర్పల్లి శాంతికుమార్. దేవాలయ ధర్మకర్త మండలి, దేవాలయ అర్చకులు పాండు శర్మ, దశరథ్, గ్రామస్తులు,భక్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అండేకార్ యాది లాల్ చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, తాజా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నూతన కార్య వర్గానికి నియామక పత్రాలు అంద చేశారు. అనంతరం నూతన అధ్యక్షులుగా అండేకర్ యాదిలాల్, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడా సాంస్కృతి కార్యదర్శి ఏ శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, లు బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారోత్సవంలో జూనియర్ సివిల్ జడ్జ్ కాటం స్వరూప పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు నూతన అధ్యక్షులు యాది లాల్ ను గజమాల తో, కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ ఆమనగల్లు బార్ అసోసియేషన్ అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కోర్టు సూపరిండెంట్ మురళీధర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, కల్వకుర్తి బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, వెంకట్ గౌడ్, భాస్కర్ రెడ్డి,జమీల్, జానకి రాములు,కృష్ణయ్య, మల్లేష్ గౌడ్, న్యాయవాదులు గణేష్ గౌడ్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శేఖర్, బిక్య నాయక్, సర్దార్ నాయక్, మురళీకృష్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, శిరీష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స పొందుతున్న నిరుపేదలకు అండగా నిలుస్తున్న సీఎంఆర్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ అందించారు. కందుకూరు మండలంలోని సరస్వతిగూడ, లేమూరు గ్రామాలకు చెందిన బుసరామోని ఇందిరమ్మ, కాంటెకర్ అమృత కు చెరో అరవై వేయిల రూపాయలు చెక్కులను శుక్రవారం కె.ఎల్.ఆర్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుపోలు రాణా ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,బుసరామోని యాదయ్య, అల్వాలా మహేందర్,గుల్వి బాబాయ్య,కాంటెకర్ రాము,తేజ, మల్లేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**ఎంపీడీవో సరిత ఎంఈఓ నరసింహ**

కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఎంపీడీవో సరిత, ఎంఈఓ నరసింహ సూచించారు. శుక్రవారం మండలంలోని నేదు నూరు మోడల్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం తో పాటు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో, ఎంఈఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో చదువుకు అధిక ప్రాధాన్యం ఉందని, బాగా చదువుకున్న వారు ఏ రంగంలోనైనా రాణించవచ్చని, విద్యార్థి దశ నుంచే లక్ష్యం పెట్టుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారు సూచించారు. చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విష్ణు ప్రియ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సోలార్ ప్యానల్స్ అందించిన అమెజాన్ సంస్థ



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెజాన్ సంస్థ,, డివిజినల్ హెడ్ మెరీనా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేశారు.శుక్రవారం పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా అమెజాన్ సంస్టగ్లోబల్ హెడ్ మెరీనా మాట్లాడుతూ... కరెంట్ లేనప్పుడు ప్యానల్ పనిచేస్తుందని, ప్రత్యామ్నయ ఇంధన వనరుల ఉపయోగం, పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకి అవగాహనా కల్పించారు,ఈకార్యక్రమంలో అమెజాన్ కార్యకర్త అభిషేక్, క్లస్టర్ హెడ్ విజయశర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయులు సురేష్, వెంకటేష్, గ్లోరి, శాంతకుమారి, కౌసల్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్న్యూస్ (ఏప్రిల్ 04) : మండల పరిదిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన కడ్తాల లక్ష్మయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా లక్ష్మయ్య మృతి విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాదిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మృతుని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం ట్రస్టు సహకారంతో 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, యాదయ్య, సుధాకర్, దశరథం, లక్ష్మీనారాయణ, పరంజ్యోతి, యాదయ్య, శేఖర్, యాదయ్య, పెంటయ్య, రామస్వామి, శేకర్, మైసయ్య, జంగయ్య, మైసయ్య, లక్ష్మయ్య, మల్లేష్, పరుశరాములు, పర్వతాలు, సత్యం, రాజు, రవి, కుమార్, భగవంతు, రమేష్, శ్రీశైలం, అశోక్, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ పరీక్షలో శ్రీచైతన్య ప్రభంజనం



గండిపేట్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 04): ఇటీవల జరిగిన జాతీయ స్థాయి (కేఏఐ) నాలెడ్జ్ అసైన్మెంట్ టెస్ట్ ఒలంపియాడ్ పరీక్షల్లో అమీర్ పేట్, హైదర్షాకోట్ జోన్లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. ఇందులో భాగంగా మొత్తం 181 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో రూ.2 వేల నగదు అవార్డులు మూడు లభించాయి. రూ.వెయ్యి నగదు అవార్డులు 13 మంది లబ్ధిదారులకు లభించాయని అన్నారు. వీరితో పాటు 63 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్ వచ్చాయని 102 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారని శ్రీ చైతన్య యాజమాన్యం పత్రిక ప్రకటనలో వెల్లడించారు. మొత్తం రూ.19 వేల నగదు అవార్డు జాతీయ స్థాయిలో గెలుచుకోవడం చాలా గొప్ప విషయమని పాఠశాల ప్రిన్సిపల్ సుల్తానా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీ చైతన్య పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సుధాకర్, డీన్ వంశీచందర్ రెడ్డి, ఒలంపియాడ్ ఇంచార్జ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా భూమి రైతుల పై ప్రభుత్వం దౌర్జన్య విధానం

## వెంటనే నిలిపివేయాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



యాచారం మేజర్ న్యూస్ (4 ఏప్రిల్ ): యాచారం మండల పరిధిలోని మేడిపల్లి,కుర్మిద్ద గ్రామాల్లో ఫార్మా పేరుతో రైతులకు, రైతుల భూములకు తిప్పలు తప్పడం లేదని, అభివృద్ధి పేరుతో ఒక ప్రభుత్వ మోసం చేస్తే, మోసాన్ని ఎండగడతామని గద్దెనెక్కిన నేటి ప్రభుత్వం కూడా అదే తోవలో నడుస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం జాతీయ మహాసభలు తమిళనాడులోని మధురై లో జరుగుతున్నాయి, శుక్రవారం రోజు మధురై నుంచి జాన్ వెస్లీ మేడిపల్లి గ్రామ ఫార్మా రైతుల ఆవేదన, ప్రభుత్వం దౌర్జన్యం పై మాట్లాడారు. గురువారం రోజు మేడిపల్లి గ్రామ ఫార్మా భూముల పైకి పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి రెవెన్యూ అధికారులచే కంచె వేసారని, ఇదేం దౌర్జన్యం అని అడిగిన రైతులపైకి బెదిరింపులకు పాల్పడ్డారని మధురై నుంచి విషయం తెలుసుకున్న జాన్ వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీకి భూములు ఇవ్వం అని కోర్టులో పిటిషన్ ఇచ్చిన రైతులకు కోర్టు తీర్పు అనుకూలంగా ఉంది, అలాంటప్పుడు కోర్టు స్టే ఉన్న భూమి పైకి అధికారులు ఎలా వస్తారని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## లార్డ్స్ ఒలింపియాడ్లో ఘనంగా కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04):బడంగ్పేట్ లోనున్న లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు చేసిన ప్రయోగాలు ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. పాఠశాల చైర్మన్ సిద్ధల బీరప్ప మాట్లాడుతూ... ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన ఆసక్తి కలగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని,అట్టి విద్యను మర్చిపోవడం జరగదని అన్నారు. అందుకే లార్డ్స్ విద్యా సంస్థ ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని అవలంబిస్తుందని ఆయన తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకున్న విద్య బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. అనంతరం పేరెంట్స్ మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువు చూస్తే పిల్లల భవిష్యత్తు మీద సంపూర్ణ నమ్మకం ఉంటుందని ఈ సందర్భంగా చిన్నారులకు గ్రాడ్యుయేషన్ స్లాష్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపల్ బానూరు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ లో సత్తా చాటిన కృతిక ను ఘనంగా సత్కారం

★ మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, ఎర్ర జైహింద్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04): గ్రూప్ 1వన్ పరీక్షలోని రాష్ట్రస్థాయిలో 5 ఐదవ ర్యాంకు సాధించిన సిద్దాల కృత్తిక ను మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, ఎర్ర జైహింద్ కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలవాతో సత్కరించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్ గూడ మాజీ ఎంపీపీ మాజీ కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప దంపతుల కుమార్తె కృతికను వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కృతిక పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల గ్రూప్ వన్ లో సత్తా చాటడం సంతోషం, ముందు ముందు ఉన్నత పదవులను అలంకరించాలని కోరుకుంటున్నామని బి ఎం సి మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్ మహేశ్వరి జైహింద్ కుమార్ సన్మానించి ఆశీర్వదించారు. సిద్దాల లావణ్య బీరప్ప కూడ ఉన్నారు.

## కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా ఇంటి ముందు సీసీ రోడ్డు వేయడం హైడ్రా అధికారుల కక్ష్య సాధింపు చర్యలకు నిదర్శణం - నల్ల మల్లారెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 04) : హైడ్రా అధికారులు కోర్టు ఆదేశాలను సహితం లెక్కచేయకుండా దౌర్జన్యంగా తమ పట్టాభూమిలో సీసీ రోడ్డు వేయడం కక్ష్య సాధింపు చర్యలకు నిదర్శణమని నల్ల మల్లారెడ్డి విద్యా సంస్థల కార్యదర్శి నల్ల మల్లారెడ్డి ఓ ప్రకటనలో మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 739ఏ లోని తమ ఇంటి ముందు శుక్రవారం అధికారులు యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్డు వేయడాని ఆయన తీవ్రంగా ఖండించారు. జనవరి నెలలో హైడ్రా అధికారులు అకారణంగా చుట్టూ ఉన్న ప్రహారి గోడలు కూల్చివేశారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు దివ్యానగర్‌లో హైడ్రా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టవదని ఆదేశాలు ఉన్నపటికి, హైడ్రా అధికారులు అవేమి పట్టించుకోకుండా తమ ఇంటి ముందు పట్టాభూమిలో నుండి సీసీ రోడ్డు వేయడం ఏమిటని అగ్రహాం వ్యక్తం చేశారు. అధికారులు చట్టాలకు అతిధులేని కారని గుర్తుంచుకోవాలని, కోర్టు ఆదేశాలను లెక్క చేయకుండా రోడ్డు వేయడం శ్రేయస్కారం కాదని అన్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు - తహశీల్దార్ డి.ఎస్.రజిని




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 04) : ప్రభుత్వ భూములను అక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని తహశిల్దార్ డి.ఎస్.రజిని హెచ్చరించారు. పోచారం మున్సిపాలిటీ నారపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 56 ప్రభుత్వ భూమిలో తహశీల్ధార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ఐ సాయి రాం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది వెంకటేష్‌తో బోర్డు నాటించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గతంలో నాటిన బోర్డును కొంత మంది కబ్జాదారులు తొలిగించారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీతారామ కళ్యాణ మహోత్సవమును విజయవంతం చేయండి

చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః చౌడాపూర్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవమును చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆదివారం రోజున జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.శనివారం రోజు జరిగే గణపతి పూజ,స్వస్తి పుణ్యాహవచనం,అఖండ దీపారాధన,మంటపారాధన, నవగ్రహ పూజ,ఉత్సవ మూర్తులకు మంగళ స్నానం,అగ్ని ప్రతిష్ట,లక్ష్మీ గణపతి,నవగ్రహ రుద్రహోమం, ఎదురుకోళ్ళ కార్యక్రమం,అఖండ భజన కార్యక్రమాలు జరుగును కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## వికారాబాద్ జిల్లా సిపిఒగా జి.వెంకటేశ్వర్లు



వికారాబాద్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః వికారాబాద్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారిగా జి. వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిపిఒగా పని చేసిన టి.అశోక్ జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతిపై రాష్ట్ర కార్యాల యానికి బదిలీ అయ్యారు. డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జి.వెంకటేశ్వర్లు వికారాబాద్ జిల్లా సిపిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జి.వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# సన్న బియ్యం పంపిణీ హర్షణీయం

### చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్,పుర్సంపల్లి,మల్కాపూర్ గ్రామాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...పేద కుటుంబాల కడుపు నింపేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అంతేకాకుండా ప్రతి కుటుంబానికి కూడా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కూడా ప్రారంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోకటం శివశంకర్,యాదయ్య,పుల్లప్ప,ఎరుకలి రాజు,నర్సింలు,బుచ్చయ్య,డీలర్ మఠం రాజశేఖర్,గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సన్న బియ్యం పండగ



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః రేషన్ షాపుల ద్వార లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణి చేయడం అనేది దేశం మెచ్చేటటువంటి సంక్షేమ పథకమని, నిరుపేదకు తృప్తినిచ్చే పథకం అని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని చాపలగూడెం గ్రామంలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, ధనిక ప్రజల మధ్య భేదం లేకుండా అందరూ సన్నబియ్యం తినాలన్న సంకల్పంతో రేషన్ షాపుల ద్వార సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పిఎస్ ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, మాజీ కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంబు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి మొగులయ్య గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 04)ః పరిగి ఎమ్మెల్యేటి.రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి మొగ్గయ్య గౌడ్ శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గ ప్రజల తరపున రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వానికితన వినతిని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొదలయ్య గౌడ్ మాట్లాడుతూ రామ్మోహన్ రెడ్డికి ప్రజల అభిప్రాయాలను నిబద్ధతతో గౌరవిస్తూ నియోజకవర్గానికి ఎన్నో సేవలు చేస్తున్నారని అయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో విజయవంతంగా పూర్తయ్యాయి.పరిగి మరింత అభివృద్ధి చెందాలంటే ఈ ప్రాంతం వెనుకబడి ఉంది కనుక నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని మొగులయ్య గౌడ్ తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ అంజనేయులుముదిరాజ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన వైద్యాధికారిగా కిరణ్ భాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసుపత్రి దగ్గరకు వెళ్ళి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలో ఎక్కువగా నిరుపేద ప్రజలు ఉంటారు కాబట్టి వారికి ఉపయోగకరమైయ్యేవిధంగా మెరుగైన వైద్యసేవలను అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యశాఖపరంగా అందించే కార్యక్రమాల గూర్చి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పెర్కొన్నారు. పుట్టిపెరిగిన మండలంలో ఒక ప్రభుత్వ వైద్యాధికారిగా విధులు నిర్వహించడం అబినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగు వెంకటయ్య, పెంటమీది వెంకటయ్య, గోపాల్ నాయక్, క్రిష్ణారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, చర్ల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మున్సిపాలిటీ కమిషనర్ నిర్లక్ష్యం - మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 04) : పోచారం మున్సిపాలిటీ కమిషనర్‌కు అక్రమ వసుల్‌పై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో లేకుండా పోయిందని ఘట్‌కేసర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కాచవాని సింగారంలో శుక్రవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ కాచవాని సింగారం గ్రామంలో ప్రజలు నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కానీస నివారణ చర్యలు చేపట్టక పోవడం విచారకరమణి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయంలో కమిషనర్ వీరారెడ్డిని పలుమార్లు కలసి వినతి పత్రం అందించిన పట్టించుకోవడం లేదని, కమిషనర్‌కు అక్రమ నిర్మాణదారుల నుండి ముండుపులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ద ప్రజా సమస్యలు పరిష్కరించడానికి చూపలేక పోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని లేదంటే త్వరలో పెద్ద ఎత్తున మహిళలతో మున్సిపాలిటీ కార్యలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ జన్మదిన వేడుకలు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః చౌడాపూర్ మండల పరిధిలోని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే రామ్మోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా గోపాల్ నాయక్ని పూలదండతో,శాలువతో సన్మానించి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి,100 సంవత్సరాలు సుఖ సంతోషాలతో ఉండాలని గోపాల్ నాయక్ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో సన్నబియ్యం పంపిణీపై సమీక్ష

## ▶▶ రేషన్ పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు ▶▶ కలెక్టర్ గౌతం పోట్రు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,04):మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో సన్నబియ్యం పంపిణీపై శుక్రవారం పౌరసరఫరాల అధికారులతో జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణబాయి, స్టేజ్ఎ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.పంపిణీ ప్రక్రియలో ఉన్న ఆలస్యాలను, నిల్వలపై గోడౌన్ల సమాచారం, సరుకుల రవాణా తీరును సమీక్షించిన కలెక్టర్... సకాలంలో పంపిణీ పూర్తయ్యేలా చురుకైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సరుకులు గోడౌన్లకు సరిగ్గా చేరుకోవడానికి ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు అదనపు వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంపిణీలో ఆలస్యం జరగకుండా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఇతర జిల్లాల నుంచి వచ్చే సరుకుల రాకపై పర్యవేక్షణ పెంచేందుకు డిప్యూటీ తహసీల్దార్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రేషన్ డీలర్ల అవకతవకలపై మినహాయింపు లేదని, కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులను హెచ్చరించారు.

# రైతులకు అండగా కాంగ్రెస్

## వ్యవసాయానికి ఈజిఎస్ వర్తింపుకు కృషి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా, రైతు కష్టాలు తెలిసిన ప్రభుత్వంగా నిరంతరం రైతు శ్రేయస్సు కోసం పనిచే సస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రభుత్వం సబ్సిడీ ద్వారా మంజూరు చేసిన వ్యవసాయ పనిముట్లను ఆయన పంపిణీ చేశారు.కేశంపేట మండలం అల్వాల గ్రామానికి చెందిన శ్రీలత, కేశంపేటకు చెందిన యాదమ్మ,ఫరూఖ్‌నగర్ మండలం మదురాపూర్ గ్రామానికి చెందిన అక్షయ, కడియాల కుంట తాండాకు చెందిన దనమ్మ, కొందుర్గు మండలం ఉత్తరాసిపల్లి గ్రామానికి చెందిన మారు, నందిగామ మండలం చేగూరు గ్రామానికి చెందిన మాధవిలకు ఎమ్మెల్యే కల్టిటవేటర్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సాదక బాదలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటారని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి రైతులతో పాటు ప్రజా సంక్షేమ పతకాలను అమలు చేస్తూ ముందుకుపోతున్నారన్నారు. రైతుల కోసం ఈజిఎస్ పథకాన్ని వ్యవసాయానిక అనుసందానం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి రాజార త్నం, కేవంపేట మండల వ్యవసాయాదిదకారిణి శిరీష, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, డైరక్టర్ కరుణాకర్, నాయకులు పురుషోత్తం రెడ్డి, నెహ్రూ నాయక్, శ్రీధర్, అశోక్ , సీతారాం, కృష్ణ, జాంగారి రవి, బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనపై మాజీ మంత్రి హరీష్‌రావు అసత్య ఆరోపణలు తగవు

▶▶ కడ్తాల్ మండలం బోయిన్‌గుట్టతాండలో ముఖ్యమంత్రిపై మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు అర్ధరహితం ▶▶ బిసిల 42శాతం రిజర్వేషన్‌పై అసెంబ్లీలో తీర్మాణం చేసి సి.ఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ధర్నా చేపడితే గతంలో 33శాతం ఉన్న రిజర్వేషన్లను 23శాతంకు కుదించి దాన్ని కూడ 18శాతానికి తగ్గించింది బిఆర్ఎస్ కాదా హరీష్‌రావు బదులివ్వాలి ▶▶ యేడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తే తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు భర్తీచేయకుండ, పేపర్ లీకేజీలు నిరుద్యోగుల ఉసురుతీసింది బిఆర్ఎస్ అని యువతకందరికి తెలుసు ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వం 5వేల ఉద్యోగాలు భర్తీచేయలేదన్న హరిష్‌రావు వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి ▶▶ జి.పిల పెండింగ్ బిల్లులు మొదలు కోట్ల రూపాయల రాష్ట్ర అప్పులు ఎగవేసింది బిఆర్ఎస్ కాదా ▶▶ కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శించడం మాని విపక్ష పార్టీలు, విలేకరులు మొదలు ప్రజలను అణిచివేసింది బిఆర్ఎస్ కాదా : టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్



మాట్లాడుతున్న టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల అమలుకు చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాపాలనపై మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టజూడడం ఆయన స్థాయికి తగదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ముఖ్య అధికార ప్రతినిధి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రాన్ని ఒప్పించేందుకు దేశరాజధాని ఢిల్లీలో ధర్నా చేపడితే గతంలో 33శాతం ఉన్న బిసి రిజర్వేషన్లను 23శాతానికి తగ్గించి దాన్ని కూడ 18శాతానికి కుదించి బిసిలకు కనీసం స్థానిక ఎన్నికల్లో కూడ రాజ్యాధికారం దక్కకుండ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా హరీష్‌రావు బదులివ్వాలని బాలాజీసింగ్ ధ్వజమెత్తారు. ఈమేరకు శుక్రవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం బోయిన్‌గుట్టతాండలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాంగ్రెస్ ప్రజాపాలన పట్ల ప్రజలను తప్పుదోవపట్టించేలా అసత్య ఆరోపణలుగావించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోగా పేపర్ లీకేజీలతో కష్టపడి చదువుకున్న నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు కారణమైందని, కాని బోయిన్‌గుట్టతాండలో కాంగ్రెస్ ప్రభుత్వం యేడాదిన్నర కాలంలో కనీసం 5వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయలేదని హరీష్‌రావు వ్యాఖ్యానించడం ఆయన మతిలేనితనానికి నిదర్శన మని బాలాజీసింగ్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన యేడాదిన్నర కాలంలోనే సుమారు 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసి ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామిని నెరవేర్చుకున్నదని , హరీష్‌రావు వాస్తవాలను మాట్లాడకుండ ప్రజలను తప్పుదోవపట్టించేలా వ్యాఖ్యానించడం తగదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో గుట్టలు, వెంచర్లు, రోడ్లకు సైతం రైతుబంధు ద్వారా లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని పకడ్బందీగా అమలుచేస్తుండడంతో బిఆర్ఎస్‌కు మింగుడుపడడం లేదన్నారు. తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు శాంతియుతంగా ధర్నా చేయడానికి వీలులేకుండ నియంత పాలన సాగించి ఇందిరాపార్క్‌లో ధర్నా చౌక్ ఎత్తేసిన బిఆర్ఎస్ కు ప్రజాస్వామ్యం గురించి, కాంగ్రెస్ ప్రజాపాలన గురించి గాని ప్రజలు, ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదని బాలాజీసింగ్ దుయ్యబట్టారు. ఇకనైనా హరీష్‌రావు లాంటి బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శించడం మాని వాస్తవాలతో ప్రజల ముందుకు వచ్చి తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని బాలాజీసింగ్ హితవుపలికారు.

# మట్టి తవ్వకం.. ఇష్టారాజ్యం



యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 4) ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మట్టి (మొరం) తవ్వకాలు జరుపుతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్,యాలాల్ పోలీసులు.. మండల పరిధిలోని రాజీవ్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ భవనాల సముదాయం వెనకాల ఉన్న కాళీ ప్రదేశంలో అక్రమ మొరం మట్టిని రవాణా చేస్తున్న ఘటన స్థలానికి వెళ్లి మొరం మట్టి తవ్వకాలకు ఉపయోగించే ఒక హిటాచితో పాటు మట్టి రవాణాకు ఉపయోగించే 8 టిప్పర్ లారీలను అదుపులోకి తీసుకున్నారు.లారీలతో పాటు హిటాచిని యలాల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐగిరి తెలిపారు.

# వసతి గృహల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## ★ అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవు ★ కలెక్టర్ ప్రతిక్ జైన్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): ప్రభుత్వవసతి గృహల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి, పరిశుభ్రత పాటించాలి అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి క్ జైన్ పేర్కొన్నారు. తాండూర్ టౌన్ లో శుక్రవారం నాడు బీసీ, ఎస్ సి, వసతి గృహలను ఆయన ఆకస్మికంగా తనిఖీ లు చేశారు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం నాణ్యంగా అందుతున్నాదా, ఏదైనా సమస్య లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు తనిఖీల్లో భాగంగా వంట గది, సామాగ్రి నిల్వ గదిని, టాయిలెట్ లను పరిశీలించారు విద్యార్థులకు కావాల్సిన అవసరాలపై అరా తీస్తూ క్రీడా సామాగ్రి ని సమాకురుస్తా అని అన్నారు హాస్టల్స్ వర్ధన్లు అశ్రద్ధ చేయవద్దు అని అన్నారు ఈ తనిఖీ ల్లో కలెక్టర్ జైన్ వెంట తహసీల్దార్ తారసింగ్, ఎంపీడీఓ విశ్వ ప్రసాద్, ఎంపీవో సుశీల్ కుమార్ వసతి గృహం అధికారి శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తా

## ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 04) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని మహదేవ్‌పూర్ ప్రాథమిక పాఠశాలలోఉపాధ్యాయులు శ్యామల గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. బదిలీపై వెళ్తున్న శ్యామల ఉపాధ్యాయురాలుకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅథిధిగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు బదిలీలపై వెళ్ళడం తప్పనిసరి అని అన్నారు. విద్యార్థులను ఉన్నత విధ్యవంతులుగా తీర్చిదిద్దగలిగే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం మంచినీటి సౌకర్యం, పాఠశాల చుట్టు పహారిగోడ నిర్మించడానికి తన వంతు సహాయ సహాకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బిఆర్ఎస్. యువ నాయకులు, బోడంపాటి రవీందర్‌రెడ్డి, రాంచెంద్రయ్య, రాజరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, భ్రమరాంబ, మీనా, రమా, పంచాయితి కార్యధర్శి బాబయ్య, ఎస్ఎమ్‌సి చైర్మన్ పాల్గొన్నారు.

# భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో ఉద్యోగావకాశాలు

★ యువత సద్వినియోగం చేసుకోవాలి

★ జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం.రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః మేడ్చల్ జిల్లా నిరుద్యోగ యువతకు శుభవార్త. భారత ప్రభుత్వ రంగ ప్రముఖ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ యూనిట్‌లో శాశ్వత ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక సూచించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నావల్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ ల్యాండ్ సిస్టమ్స్ విభాగాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ట్రైనీ, టెక్నీషియన్ 'సీ', జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయనీ, అర్హత కలిగిన అభ్యర్థులు బీఈఎల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు.

పోస్టులు- అర్హతలు జీతభత్యాలు:

ఇంజనీరింగ్ అసిస్టెంట్ ట్రైనీఅర్హత ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో 3 ఏళ్ల డిప్లొమా కలిగి ఉండాలన్నారు. ఇందులో,ఖాళీలు 8 ఉండగా, వేతనం రూ.24,500 రూ.90,000 స్కేల్ ఉంటుందన్నారు. అలాగే, టెక్నీషియన్ 'సీ' పోస్టులకు ఎస్ఎస్ఎల్‌సీ తో పాటు ఐటీఐ లేదా 3 ఏళ్ల నేషనల్ అప్రెంటిస్‌షిప్ చేసి ఉండాలన్నారు. ఇందులోఖాళీలు 21ఉన్నాయని, ఈ పోస్ట్ కు వేతనం రూ.21,500 నుంచి రూ.82,000 స్కేల్ ఉంటుందన్నారు. అదేవిధంగా, జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు అర్హత బీకాం లేదా బీబీఎం డిగ్రీ చేసి ఉండాలన్నారు. ఇందులో,ఖాళీలు 3 పోస్టులున్నాయని, వేతనం రూ.21,500 రూ.82,000 స్కేలు అమలు చేస్తారన్నారు.ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ యూనిట్‌లో శిక్షణ ఇవ్వబడుతుందనీ, అనంతరం ఇబ్రహీంపట్నం ఫ్యాక్టరీలో నియామకం జరుగుతుందని ఆమె వివరించారు.దరఖాస్తు చేయదలిచిన అభ్యర్థులు వెంటనే వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని,దరఖాస్తు లింక్: https://jobapply.in/BEL2025HydEATTechJA వివరాల కోసం ఫోన్: 040?27194999 కు సంప్రదించ వచ్చన్నారు.

# పెన్షన్ తీసుకుని ఇంటికి వస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి మంగళసూత్రం చోరీ

★ వారం రోజుల్లో నిందితుడిని పట్టుకున్న శామీర్‌పేట్ పోలీసులు




శామీర్‌పేట, మేజర్ న్యూస్(ఏప్రిల్ 04)ః పెన్షన్ తీసుకుని ఇంటికి వస్తుండగా ఓ వృద్ధురాలి మెడలో ఉన్న మంగళసూత్రాన్ని లాక్కొని పరారైన దొంగను శామీర్‌పేట్ పోలీసులు వారం రోజుల్లో పట్టుకున్నారు. ఈ ఘటన మార్చి 28న జరిగింది.కీసర మండలం ధర్మవరం తోటకు చెందిన వృద్ధురాలు తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్‌లోని పెన్షన్ తీసుకుని ఇంటికి వెళ్లేందుకు శామీర్‌పేట్ మండలంలోని దొంగల మైసమ్మ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తుండగా, నరేష్ కుమార్ (42) అనే వ్యక్తి లిఫ్ట్ ఇస్తానని నమ్మబలికాడు. మార్గ మధ్యలో ఉన్న ఓ వెంచర్ వద్ద బైక్ ఆపి ఫోన్ మాట్లాడుతున్నానని చెప్పి ఆమెను నమ్మించి, అనుమానం వచ్చిన వృద్ధురాలు వెళ్లిపోవడానికి ప్రయత్నించగా ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కొని బైక్‌పై పారిపోయాడు.వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన శామీర్‌పేట్ పోలీసులు, ఏసీపీ రాములు ఆధ్వర్యంలో 6 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. దాదాపు 600 సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిందితుడిని గుర్తించి పట్టుకున్నారు. నిందితుడు నరేష్ వృత్తిరిత్యా ఆటో డ్రైవర్ కాగా, జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్నట్టు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి చోరీ చేసిన రెండు తులాల బంగారు మంగళసూత్రం, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో సిఐ శ్రీనాథ్, సిసిఎస్ సీఐ నాయుడు, ఏసీపీ శశాంక్ రెడ్డి, డిఐ గంగాధర్, ఎస్ఐలు హారిక, దశరథ్ తదితరులు ముఖ్యపాత్ర వహించారు.

# వెంకటాపూర్‌లో కూలిన కల్వర్టు-బిక్కుబిక్కుమంటూ వాహనాల రాకపోకలు

▶▶ కూలిపోయిన కల్వర్టు స్థానంలో కొత్తది నిర్మించాలి

▶▶ వెంకటాపూర్ మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 04):పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ ప్రధాన రహదారిలో గల నారాయణ ఛానెల్ కాలువ కల్వర్టు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. దీంతో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. కల్వర్టు నిర్మించి దశాబ్దాలు గడిచిన ఎలాంటి మరమ్మత్తు చేపట్టక పోవడంతో పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరగా ఎప్పుడైన కూలే ప్రమాదం ఉందని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని ఆ గ్రామస్తులు వాపోయారు.

ఈ సందర్భంగా ఆ గ్రామ ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్ అక్కడికి చేరుకొని కూలిన కల్వర్టుతో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ప్రమాదం చోటుచేసుకోకుండా యువతను అప్రమత్తం చేసి భారీకేడ్‌లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి కట్ట సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ అధికారుల అలసత్వం కారణంగా కల్వర్టు మరమ్మత్తుకు నోచుకోకపోవడంతో కూలిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే రహదారిలో కూలిన కల్వర్టు కారణంగా ప్రయాణికులు బిక్కుబిక్కు మంటూ రాకపోకలు సాగిస్తున్నారని రాత్రి వేళలో పరిస్థితి మారింత ఇబ్బందికరంగా ఉండనుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంకటాపూర్‌లో ఓ నిర్మాణ సంస్థకు చెందిన టిప్పర్‌లు అధికలోడ్‌తో రాకపోకలు సాగిస్తుండటంతో కల్వర్టు కూలడానికి కారణమైందని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన కల్వర్టు స్థానంలో కొత్తది నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామస్తులతో ఆందోళన చేపడతానని హెచ్చరించారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి విస్తృత ప్రచారం

▶▶ మైనారిటీలకు మసీదులు, చర్చిల్లో అవగాహన

▶▶ సెలవుల్లోనూ ప్రజాపాలన కేంద్రాలు ఓపెన్

▶▶ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా శుక్రవారం మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతూ, నిరుద్యోగ యువత అత్యధికంగా ఈ పథకం నుండి లబ్దిపొందాలన్న ఉద్దేశంతో ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించామని తెలిపారు.ప్రజాపాలన కేంద్రాలు సెలవు దినాల్లో కూడా పనిచేస్తాయని, అక్కడ ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె వివరించారు. ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి భద్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా కొన్ని మున్సిపాలిటీలలో మైనారిటీ దరఖాస్తులు తక్కువగా రావడం వల్ల, మసీదులు, చర్చిల్లో మత పెద్దల సాయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే, మున్సిపల్ మరియు ఎంపీడీఓ కార్యాలయాల స్థాయిలో ప్రచారం జరిపి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ పథకంలో 25 శాతం సింగిల్ ఉమెన్, వితంతువులకు, 5 శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ ఉన్నందున, వారూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశించారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.1.07 లక్షల విరాళం అందజేసిన మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః శామీర్ పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి మద్దతుగా మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. శుక్రవారం రోజున ఆయన రూ.1,07,000లను ఆలయ గౌడ సంఘం నాయకులకు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం చేస్తున్నానని, ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర కార్యానికి తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అబ్బాగౌని జగదీష్ గౌడ్, అబ్బాగౌని భాస్కర్ గౌడ్, గర్మాపురం నర్సింగ్ రావు గౌడ్, అబ్బాగౌని వెంకటయ్య గౌడ్, అబ్బాగౌని లింగమయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మహిళ హత్య కేసులో పురోగతి

★ పనికోసం వచ్చి హత్యకు గురైంది ★ మృతురాలి ఆచూకీని కనిపెట్టిన పోలీసులు ★ నిందితుల కోసం ముమ్మర విచారణ



పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః పనికోసం ఇంటినుంచి వచ్చిన ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. పెద్దేముల్ మండలంలో రెండు రోజుల క్రితం హత్యకు గురైన మహిళ ఆచూకీని పోలీసులు కనిపెట్టారు. బుధవారం పెద్దేముల్ గ్రామ శివారులోని ఓ నీటి గుంతలో సుమారు 35 ఏండ్లు ఉన్న మహిళ హత్యకు గురైన సంగతి తెలిసిందే. రెండు రోజుల నుంచి పోలీసులు సామాజిక మాధ్యమాలలో, ఇతర విధాలుగా ప్రచారం చేసి.. ఆచూకీ కోసం ఆరా తీశారు.తాజాగా శుక్రవారం మృతి చెందిన మహిళ ఆచూకీని పోలీసులు గుర్తించారు. వికారాబాద్ జిల్లా బొంరాస్పేట్ మండల్ చౌదర్పల్లి గ్రామానికి చెందిన యశోద గా గుర్తించారు. మృతి చెందిన యశోదను పెద్ద కుమారుడు ఈ విషయాన్ని నిర్ధారించినట్టు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన యశోధ పనికోసం ఇంటి నుంచి వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారని పోలీసులు వెల్లడించారు. మృతురాలి ఆచూకీ లభించినప్పటికి హంతకుల కోసం పోలీసులు వేట కొనసాగిస్తున్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుని క్రైం మిస్టరీని చేధిస్తామని పోలీసులు తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం జరిగిన మహిళ హత్య ఈ సంఘటన పెద్దేముల్ మండలంలో కలకలం రేపింది.

# రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం

## కందుకూరులో జై బాపు జై భీమ్ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): భారత రాజ్యాంగాన్ని మోడీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని మహేశ్వరం ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ అన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కిచెన్నగారి లక్ష్మ రెడ్డి, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ వినోద్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత రెడ్డి, పీసీసీ సభ్యులు నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, మాజీ మేయరు చిరిగింత పారిజాత నర్సింహా రెడ్డి, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...

హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ ను అవమానించడం జరుగుతుందన్నారు.

దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని,

రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రాతృత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు. గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగ విలువలని కాలగర్భంలో కలిపే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అని అన్నారు.రాజ్యంగా విలువలని గౌరవించే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,డిల్లి శ్రీధర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, అండెకర్ సురేందర్, పుష్ప దర్శన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్, కవిత రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సౌడపు వెంకటేష్ గౌడ్,గంగుల ప్రభాకర్ రెడ్డి, సోలిపేట అమరేందర్ రెడ్డి, సరికొండ జగన్,ఎండి అఫ్జల్ బేగ్, సయ్యద్ అజీజ్, వరికుప్పల బాబు, తెలంగాణ శ్రీనివాస్,అల్వాల మహేందర్, సతినేని వెంకట్ రమణ రెడ్డి, గాదె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

▶▶ వివక్షత కారణంగా దేశ ప్రధాని కాలేకపోయినా బాబు జగ్జీవన్ రామ్ ▶▶ మహనీయుల జయంతి వేడుకలు అధికారికంగా చేపట్టాలి...ఆ మహనీయులకు భారతరత్న ఇవ్వాలి ▶▶ భారత రాష్ట్ర సమితి బీ ఎం సీ ఉపాధ్యక్షులు తిమ్మిని గిరీష్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04): స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ ఆమహనీయుల జయంతి వేడుకలు అధికారికంగా చేస్తూ వారికి భారతరత్న ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి బి ఎం సి ఉపాధ్యక్షులు తిమ్మిని గిరీష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...వివక్షత కారణంగానే మహోన్నత నాయకుడు దేశప్రధాని కాలేకపోయారని ఆవేదన నేటికీ వ్యక్తం అవుతుందని,1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వంలో అత్యంత చిన్న వయస్సు వాడైనా బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని బి ఎం సీ ఉపాధ్యక్షులు భారత రాష్ట్ర సమితికి చెందిన తిమ్మని గిరీష్ అన్నారు. 40 సంవత్సరాల పాటు భారత పార్లమెంట్లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడ పనిచేశారని, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయం సూత్రాల ప్రాముఖ్యతపై చాలా బలమైన ప్రాధాన్యత ఇచ్చిన కొద్దిమందిలో ఆయన ఒకరు అని కొనియాడారు. ఆ మహనీయుడు అస్పృశ్యత సమానత్వం కోసం 1935 లోనే అఖిలభారత అనగారిన వర్గాల లీగులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. 1937లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన జగ్జీవన్ రామ్ గ్రామీణ పేదలను సంఘటన పరచడం ప్రారంభించారని తెలిపారు. భారత దేశపు మొదటి కార్మిక మంత్రి కాగా భారత నిర్మాణాత్మక లో పాలుపంచుకున్నారని తిమ్మని గిరీష్ చరిత్రను గుర్తు చేశారు. ఆయనకు ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. 1971లో భారత్ పాకిస్తాన్ సమయంలో ఆయన కీలకమైన రక్షణ మంత్రిగా ఉన్నారన్నారు. రెండుసార్లు కేంద్రంలో వ్యవసాయ మంత్రిగా ఉంటూ దేశంలో హరిత విప్లవానికి వ్యవసాయంలో ఆధునికత కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. చదువుకునే వయసులోనే కుల వివక్ష సామాజిక అసమానతల మొదటి అనుభవం ఇవన్నీ జగ్జీవన్ రామ్ జీవితంలో తీవ్ర ప్రభావాన్ని చూపాయని, అంతేకాకుండా పాఠశాల రోజుల్లో మతపరమైన విభజనకు అంటరానితనానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసిన సంఘటనలకు జగ్జీవన్ రామ్ ప్రసిద్ధి చెందారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితంలో ఆయన తండ్రి కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. వారి తండ్రి నుంచి మానవతావాదం, ఆదర్శవాదం, స్థితి స్థాపకత విలువలను నేర్చుకున్న మహనీయులని కొనియాడారు. 1977లో ఎన్నికల ముందు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు రాజీనామా చేసి మద్దతు ప్రకటించడం ద్వారా జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. మొరార్జీ దేశయ్ నేతృతంలో



ఏర్పడిన ప్రభుత్వంలో చేరడానికి నిరాకరించి ప్రమాణస్వీకారంకు దూరంగా ఉన్నప్పటికీ ఒక వ్యక్తి కాకుండా ఒక రాజకీయ, సామాజిక శక్తిగా ప్రభుత్వంలో ఉండడం అవసరమని జయ ప్రకాశ్ నారాయణ ఒప్పించడంతో చేరి రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేశారు. 1986లో మృతి చెందేవరకు లోకసభ సభ్యునిగా ఉంటూ రికార్డు సృష్టించిన మహనీయుడని కొనియాడారు. ఆ మహనీయులు భారతదేశంలో ఎక్కువ కాలం క్యాబినెట్ లో కార్మిక మంత్రి, కేంద్ర సమాచార శాఖ మంత్రి, కేంద్ర రవాణా రైల్వే శాఖ మంత్రి, కేంద్ర రవాణా సమాచార శాఖ మంత్రి, ఎన్నో పర్యాయలతో వ్యవసాయ నీటి పారదల శాఖ మంత్రి, భారత ఉప ప్రధాని మంత్రిగా కాగలిగారు. కాని వివక్ష కారణాలవల్ల ప్రధానమంత్రి కాలేకపోయారని తెలిపారు. కుట్రపూరిత రాజకీయాలకు గురైన అనేకమంది నేతలు మనకు కనిపిస్తారు అటువంటి వారిలో అగ్ర గన్యులలో ఒకరు మాజీ ఉప ప్రధాని బాప్ జగ్జీవన్ రావ్ అని చెప్పవచ్చని బడంగ్ పేట బాలాపూర్ భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షులు తిమ్మిన గిరీష్ మహనీయుల జయంతి సందర్భంగా తెలియజేశారు.

# విజ్ఞాన సంపదకు నిలయాలు గ్రంథాలయాలు

## వందేమాతరం ఫౌండేషన్ కార్యదర్శి యెడ్మ మాధవరెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): గ్రంథా లయాలు విజ్ఞాన సంపదకు నిలయాలని వందేమాతరం ఫౌండేషన్ కార్యదర్శి యెడ్మ మాధవ రెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరు మండలం కొత్తూరు సామాజిక గ్రంథాలయాన్ని సందర్శించి విలువైన పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువతను, నిరుద్యోగులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దే సరస్వతి నిలయాలు గ్రంథాలయాలన్నారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక నెట్లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతున్నప్పటికి పుస్తక పఠనంలో ఉన్న తృప్తి కంప్యూటర్ సెర్చింగ్లో ఉండదన్నారు. ఎన్ని కంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయ ప్రత్యేకత ఎప్పటికి నిలిచి ఉంటుందన్నారు. గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్న కమిటీని అభినందించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త, ఆర్ఆర్ పౌల్ట్రీ యజమాని సురసాని రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యులు కాకర్ల ప్రభాకర్, కర్నాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్‌లో ఏడు రేషన్ షాప్ లు సందర్శించిన బిజెపి నాయకులు

★రేషన్ షాప్ లకు ప్రధానమంత్రి ఫోటో అతికించుట..

★బిజెపి ఎం ఎం సీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04): మీర్పేట్లోని ఏడు రేషన్ షాపులను సందర్శించి, ప్రధానమంత్రి ఫోటోను అతికించిన బిజెపి ఎంఎంసీ అధ్యక్షులతోపాటు పలువురు నాయకులు. శుక్రవారం నాడు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మీర్పేట్ లోని ఏడు రేషన్ దుకాణాలనూ సందర్శించి అక్కడ మోడీ ఫోటోలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి సిగ్గుచేటు అన్నారు. 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒకరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు.ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, వారు ఎన్నికల అప్పుడు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కీసర హరినాద్ రెడ్డి, డి. కిషోర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, దినేష్, సాదు వేణుగోపాల్ రెడ్డి, కోట్ల గోపాల్, ఆకుల రాజు, అంజిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సంపట్ల అనిల్, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 04):11 కెవి బడంగ్పేట్ ఫీడర్లో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి ఆపరేషన్ లెనిన్ నగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉండని ప్రాంతాలు.. షిరిడి ఎంక్లేవ్, గండా రెడ్డి కాలనీ, సాయి నగర్, రైతు బజార్, లెనిన్ నగర్,హుడా కాలనీ, అన్నపూర్ణ కాలనీ, బృందావన్ కాలనీ చింతలకుంట, లెనిన్ నగర్ పాత గ్రామంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అదేవిధంగా 11 కెవి తిరుమలనగర్ పీడర్లో మూడు గంటల నుండి మూడున్నర వరకు విద్యుత్తు ఉండని ప్రాంతాలు వినాయక హిల్స్ ఫేస్ వన్, టూ, త్రీ తిరుమల నగర్, సిర్ల హిల్స్ కాలనీలో వినియోగదారులందరూ సహకరించాలని కోరారు

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

## వాసుదేవా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04):అన్ని దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యమని, రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణం నిలిపినట్లేనని ఎడ్ల వాసుదేవారెడ్డి అన్నారు. ఎడ్ల వాసుదేవా రెడ్డి జన్మదినం సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం గుర్జని సుధీర్ గౌడ్, స్థానిక యువకుల ఆధ్వర్యంలో మిత్ర ఫౌండేషన్ వారిచే రక్త దాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ఎడ్ల వాసుదేవారెడ్డి, స్థానిక యువకులతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవా రెడ్డి మాట్లాడుతూ. అన్ని దానాల్లో కల్లా రక్తదానం మహత్తర కార్యమని,రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు మాసాలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, లాల్ ప్రవీణ్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, సుమన్ గౌడ్, అఖిల్ రెడ్డి, లిక్కీ అరవింద్ రెడ్డి, సిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళంగా జేఎల్ఎం షాపింగ్ మాల్ ప్రారంభం

★ రూ.9 లకే చీర ఇవ్వడంతో కుప్పలు తెప్పలుగా వచ్చిన మహిళలు

★ వచ్చిన మహిళలను అదుపు చేయడంలో విఫలమైన యాజమాన్యం



వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 04)ః వికారాబాద్ పట్టణంలోని రామయ్యగూడ రోడ్డులో జేఎల్ఎం నూతన షాపింగ్ మాల్‌ప్రారంభోత్సవ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. షాపింగ్ మాల్ ప్రారంభం సందర్భంగా యాజమాన్యం రూ. 9లకే చీర ఆఫర్‌పెట్టడంతో మహిళలు కుప్పలు తెప్పలుగా వచ్చారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండే షాపింగ్ మాల్ ముందు మహిళలు క్యూ కట్టారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున షాపింగ్ మాల్‌కు చేరుకోవడంతో నిర్వహకలు కంకు తిన్నారు. షాపింగ్ మాల్ యాజమాన్యం ఉదయం రెండు గంటల పాటు చీరలు పంపిణీ చేశారు. అయినా కూడా వచ్చిన మహిళలు తగ్గకపోవడంతో పాటు తోపు లాట సంబవించింది. దీంతో నిర్వహకులు చేతులెత్తేసారు. కొందరి మహిళలకు చీరలు ఇచ్చిన తరువాత మిగిలిన వారికి ఇవ్వకపోవడంతో వారు తిరగబడే ప్రయత్నం చేశారు. వందలాది మంది మహిళలు షాపింగ్ మాల్ నిర్వహకులతో ఎదురుతిరాగారు. దీనికి స్పందించిన యాజమాన్యం చీరలు పంచడం లేదని తర్వాత ఒక రోజు చూసి ఇస్తామని వారు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా కూడా మహిళలు వినకుండా షాపింగ్ మాల్ ముందే ఉండడంతో పెద్ద ఎత్తున గందరగోళ పరిస్థితి నెలకొంది. కొంచం సమయం తరువాత నిర్వహకులు స్పందించి జెడ్పిఎచ్ఎస్ బాలికల పాఠశాల ముందు ఉన్న గ్రౌండ్‌లో చీరలు ఇస్తామని చెప్పడంతో వారు గ్రౌండ్‌లోకి వేలాది మంది చేరుకున్నారు. షాపింగ్ మాల్‌నుండి గ్రౌండ్‌లోకి చీరలు తీసుకెళ్లి పంచగా అక్కడ కూడా మహిళలు ఒకరిని ఒకరు కొట్టుకొని తొపులాట ఏర్పడింది. మరి కొందరు మహిళలు ఉదయం నుండి సాయంత్రం వరకు చీరలు కొసం తిండి, నీరు లేకపోవడంతో స్పృహ కోల్పోయి కింద పడిపోయారు. వారిని వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రులకు తరలించారు. గ్రౌండ్‌లో పంచినా కూడా మహిళలు తగ్గకపోవడంతో నిర్వహకులు చేతులెత్తేసారు. చీరల కోసం షాపింగ్ మాల్ ముందు వేలాది మహిళలు ఉండడంతో వారు ఏమి చేయలేక షపింగ్ మాల్‌ను మూసి వేశారు. చీరలు కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడంతో షాపింగ్ మాల్ నిర్వహకులపై మహిళలు మండిపడ్డారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దోమ, మేజర్‌న్యూస్ ( ఎప్రిల్ 04)ః రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారం తో స్థానిక నాయకులతో కలిసి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, బోయ రవి,చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మ గౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, రఘురాం, నరేష్,సురేష్ ,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

**రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోండి : కొడంగల్ ఎంపీడీవో ఉషశ్రీ**

కొడంగల్, ఏప్రిల్ 4 (మేజర్ న్యూస్): స్వయం ఉపాధి కోసం అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీలు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉషశ్రీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. వ్యవసాయేతర పథకానికి 21-55 సంవత్సరాల వయస్సు, వ్యవసాయానికి సంబంధించి 21-60 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలన్నారు. వార్షిక ఆదాయం రూ. 1లక్ష 50వేల లోపు ఉన్న వారు అర్హులు అన్నారు. కార్పోరేషన్‌ల వారీగా ఎస్సీ (118), ఎస్టీ (83), బీసీ (194), మైనారిటీ (159) యూనిట్లు ఉన్నాయని తెలిపారు. రూ. 50 వేలు రుణం కోసం 100 శాతం సబ్సీడి, రూ. 50 వేల నుంచి రూ. 1లక్ష వరకు 90 శాతం, రూ. 2 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు రూ. 70 శాతం సబ్సీడి, మైనర్ ఇరిగేషన్ కింద 100 శాతం సబ్సీడి ఉంటుందని తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ఆధార్, రేషన్‌కార్డు, ఆదాయ ధృవీకరణ, కులధృవీకరణ పత్రాలు, పాస్‌ఫోటో, రవాణా రంగానికి డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగానికి పట్టాదారు పాసుపస్తకం, దివ్యాంగులయితే సదరం సర్టిఫికేట్‌తో మీ సేవ కేంద్రాలు లేదా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

# మన్నెగూడ చౌరస్తాలో వాహనాల తనిఖీ

★ 12 బైకులు, 1 కారు సీజ్ ★ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4): సరైన ధ్రువపత్రాలు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేసినట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో నంబర్ ప్లేట్ లేని వాహనాలు తనిఖీ చేసి 12 బైకులు 1 కారు సీజ్ చేసినట్లు తెలిపారు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు సరైనవిగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పు అన్నారు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 - 40 మధ్య వయసు ఉన్నవారు ఎక్కువ ప్రమాదాలకు గురైతున్నట్లు సూచించారు మద్యం మత్తులో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవాలని తెలిపారు మీకోసం ఓ కుటుంబం ఉందని గుర్తుంచుకోవాలని గుర్తు చేశారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు మద్యం మత్తులో బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవాలి తెలిపారు అత్యవసరమైతే 100 వందకు డయల్ చేయాలని అన్నారు ప్రతి ఒక్కరు సమాజంలో జరుగుతున్న నేరాలపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే ఎవరు మిమ్మల్ని కాపాడలేరని హెచ్చరించారు ముఖ్యంగా విద్యార్థులకు బైకులు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు మీకోసం ఇంటి దగ్గర ఒక కుటుంబం ఉందన్న సంగతి మరవరాదని అన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవు



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 04)ః దోమ మండల ఎస్ ఐ నాగేందర్ నంబరు ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చటపరమైన చర్యలు తప్పవని దోమ మండల ఎస్ఐ నాగేందర్ పేర్కొన్నారు. దోమ మండల పరిధిలోని బాస్‌పల్లి ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ఎస్ ఐ నాగేందర్ వాహనాలను తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించి లైసెన్స్ ఆర్ సి కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడుపుతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ ఐ నాగేందర్ వాహన దారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నర్సిములు,రాజు , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ లక్ష్యం

★రాజ్యాంగంపై బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలు

★ప్రతి ఇంటికి జై బాపు, జై భీమ్ నినాదం తీసుకెళ్తాం: కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04):రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, వినోద్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి మరాఠా భవన్ లో శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, బుడుమల యాదగిరి, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఇన్చార్జ్ వినోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించి ప్రమాణం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని, భారత రాజ్యాంగం, అంబేద్కర్ పై హోంమంత్రి అమిషా సహా బిజెపి చేస్తున్న అంతర్గత దాడి దేశాన్ని ముక్కలు చేసే కుట్రపై కాంగ్రెస్ అగ్రనాయకత్వం దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవికల్పించి ఉద్యమాన్ని చేపట్టిందని అన్నారు. కుల గణ చేసి తెలంగాణలో రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించి సీఎం రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన అన్ని రాజకీయ అవకాశాలు ప్రతి ఒక్కరికి దక్కేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. స్వాతంత్ర పితామహుడు గాంధీజీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ని దేశం మరిచిపోయేలా బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, యుసుఫ్ ఖాద్రి, అబ్దుల్ భారీ, సయ్యద్ అబ్దుల్ రావుఫ్, అహ్మద్ బామ్, మజర్ అలీ, వై శ్రీనివాస్, షాకిర్ బేగ్, ఎస్.కె జహిరుద్దీన్, సయ్యద్ నవాజ్, మల్లికార్జున్, బాలాజీ, నరసింహ, మహేందర్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు నసీం సుల్తానా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి : కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04): ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు వరంల పని చేస్తుందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ షాహిన్ నగర్ కు చెందిన ఏజాజ్ అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ భారీ సహాయంతో ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ. 29,500 చెక్కును శుక్రవారం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందజేశారు.

# నాగారం మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి ప్రశంస

★ ఆస్తి పన్నుల వసూళ్లలో 80 శాతం సాధనతో కమిషనర్ భాస్కర్ రెడ్డికి గౌరవపత్రం




కీసర మేజర్ న్యూస్ (ఏప్రిల్ 04)ః 2024?25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 80 శాతం మైలురాయిని దాటిన నాగారం మున్సిపాలిటీ, రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గచ్చిబౌలిలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో, కమిషనర్ - డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ టికె శ్రీదేవి చేతుల మీదుగా నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ? ఇది మా అధికారుల అంకితభావం మరియు ప్రజల చురుకైన సహకారంతో సాధ్యమైంది. మరింత ఉత్తమ పరిపాలన, పారదర్శక సేవల కోసం మా కృషి కొనసాగుతుంది, అని తెలిపారు.

# గుండెపోటుతో విద్యార్థి మృతి

### కన్నీరు మున్నీరైన తోటి విద్యార్థులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4)ః గుండెపోటుతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తోటి విద్యార్థుల కథనం ప్రకారం... ఖమ్మం జిల్లాకు చెందిన వినయ్ సీఎంఆర్ కళాశాలలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం తోటి విద్యార్థులతో కలిసి కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్నాడు. మైదానంలో ఫీల్డింగ్‌లో ఉండగా గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెంటనే అతడిని హాస్పటల్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. స్నేహితుడు కళ్ల ముందే కుప్పకూలిపోయి మృతి చెందడంతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురై కన్నీరు మున్నీరయ్యారు.

# అక్రమ హోర్డింగ్‌లతో ప్రభుత్వ ఆదాయానికి గండి..

- మండల మరియు మున్సిపల్ పరిధిలో అక్రమంగా వెలుస్తున్న హోర్డింగులు, నిర్మాణాలు
- ప్రకటనల పేరుతో రోడ్లపై భారీ ఎత్తున హోర్డింగులు
- 111 జీవో పరిధిలో అక్రమ కట్టడాలు
- బుల్కాపూర్ - మోకిల రోడ్డుపై ఇరువైపులా అక్రమ నిర్మాణాలు
- చేతులు తడుపుతే చాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు








శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 4) అక్రమ హోర్డింగ్ లతో ప్రభుత్వానికి గండి పడుతున్న సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల పరిధిలో చేవెళ్ల రోడ్డు మరియు హైదరాబాద్ రోడ్డులో అనుమతులు లేకుండా హోర్డింగులు నిర్మిస్తున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. హోర్డింగుల యజమానులు మాత్రం ప్రకటనల పేరుతో లక్షల రూపాయలు దండుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం తమ చేతులు తడిపితే చాలు, ఏమైనా చేసుకోండి అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు రోడ్లపై ఇష్టానుసారం హోర్డింగులు పెడుతున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.గతంలో అనుమతులు తీసుకొని కొన్ని హోర్డింగుల యజమానులు రెన్యువల్ చేయకుండా తమకిష్టానుసారం వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అనుమతులు లేని హోర్డింగుల యజమానులపై చర్యలు తీసుకొని వాటిని తొలగించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

111 జీవో పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు....
పట్టించుకోని మున్సిపల్ మరియు పంచాయతీ కార్యదర్శులు

శంకర్పల్లి మండలం మరియు మున్సిపల్ పరిధిలో 111 జీవోలో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.బుల్కాపూర్ నుండి మోకిలా వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిర్మాణాలు చేపట్టే యజమానులు యదేచ్ఛగా తమ ఇష్టానుసారం నిర్మాణాలు చేపట్టి, కమర్షియల్ గా వాడుతున్న కొందరు అధికారుల అండదండలతో తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కొందరు అధికారులు తమ జేబులు నిండితే చాలు. ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరిగిన తమకేమీ పట్టనట్లుగా, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని గ్రామాలలో పంచాయతీ అనుమతులు లేకుండా భారీ నిర్మాణాలు చేపడుతున్న గ్రామ కార్యదర్శులు మాత్రం తమ జేబులు నింపుకొని చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలపై కొరడా గురిపించాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అక్రమ హోర్డింగులు,111 జీవో పరిధిలో అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుంటాం........ మున్సిపల్ కమిషనర్ యోగేష్.....

అక్రమ హోర్డింగులు,111 జీవో పరిధిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని, అనుమతులు లేని వాటిని తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. బుల్కాపూర్ మోకిల వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై పర్యవేక్షించి కఠిన చర్యలు చేపడతామని అన్నారు. అనుమతులు లేని వాటిని తొలగిస్తామని తెలిపారు.

అక్రమ హోర్డింగులు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవు : ఎంపీ ఓ గిరిరాజ్ అక్రమ హోర్డింగులు, నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీఓ గిరిరాజ్ అన్నారు.111 జీవో లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై పర్యవేక్షించి వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు లేని నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు.

## నిబంధనలు పాటించకుంటే క్రిమినల్ చర్యలు

డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్ రావు






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 04): స్థాయికి మించి వైద్యం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో స్థానిక డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మితో కలిసి పట్టణంలోని పలు క్లినిక్‌లను సందర్శించారు. ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న నాలుగు క్లినిక్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ అర్హత లేకున్నా పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకుని వైద్యం చేయడం నేరమన్నారు. క్లినిక్‌లు ప్రతమ చికిత్స కేంద్రాలు అని బోర్డులు పెట్టుకోవాలే కాని ప్రజా వైద్యశాల, వైద్యశాల అని పెట్టరాదని తెలిపారు. నిబందనలకు విరుద్ధంగా కొనసాగుతున్న క్లినిక్‌లకు సంబందించి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అనుమతి లేని ఆసుపత్రుల్లో బెడ్‌లు ఉండరాదని, షాద్‌నగర్ పట్టణంలో మరో వారం రోజుల పాటు నిరంతరంగా దాడులు నిర్వహిస్తామన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు క్వాలిఫై డాక్టర్‌లను మాత్రమే సంప్రదించాలన్నారు. ఆర్హత లేకున్నా వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపి, పిఎంపి ల కారణంగా క్వాలిఫై డాక్టర్‌లకు తలనొప్పిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస పాల్గొన్నారు

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అధికారులకు సవాలుగా నిలుస్తున్న అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలు అధికారుల కళ్లకు కనపడడం లేదా...?
-తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు
-పదుల సంఖ్యలో అనుమతులకు విరుద్ధంగా రిసార్ట్ నిర్మాణాలు
- చర్యలకు దూరంగా హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులు
-టౌన్ ప్లానింగ్ అధికారులు లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందే టౌన్ ప్లానింగ్ యంత్రంగానికి బాస్‌గా వ్యవహారం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 04) : రంగారెడ్డి జిల్లా, తుర్కయంజాల్ మున్సిపాలిటీ లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా నిర్మిస్తున్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా రిసార్ట్ లు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు.హైదరాబాద్ నగరానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ కూత వేటు దూరంలో ఉండడంతో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా భారీ స్థాయిలో అక్రమంగా రిసార్ట్ ల నిర్మాణాలను నిర్మించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు, బ్రాహ్మణపల్లి, తొర్రూరు, కోహెడ, మునగనూరు గ్రామాలలో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రిసార్ట్ ల నిర్మాణాలు చేపట్టి అధికారులకు సవాలు విసురుతున్నారు. కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని మున్సిపల్ అధికారులపై స్థానికంగా పల్ విమర్శలు వెల్లువెత్తున్నాయి.ఈ రిసార్ట్ లపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందిన, ఓ వైపు టౌన్ ప్లానింగ్ అధికారులు లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందే నిర్మాణ వ్యవస్థకు బాసూ అయిపోయారు.మరోపక్క మున్సిపల్ కమీషనర్ చూస్తూ చూడనట్టు వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం శోచనీయం.వార్త పత్రికల్లో అక్రమ నిర్మాణాలపై పలు కథనాలు వచ్చిన అధికారులు మాత్రం చర్యలు తీసుకునే పాపాన పోలేదు. భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన, అటు హెచ్ఎండిఏ అధికారులు, ఇటు మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అందిన కాడికి దోచుకుంటున్నారని, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండిపడడంలో అధికారులు భాగస్వాములు అవుతున్నారని స్థానికుల్లో అనేక విమర్శలు గుప్పుమంటున్నాయి.కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమాలపై ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే అక్రమాలు సక్రమాలుగా నిలుస్తున్నాయని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు.కిందస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటంతో మున్సిపల్ ఆధాయానికి గండిపడుతుంది అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

